# ఉపాధ్యాయులకు డిఈఓ సూచనలు



**విధిగా పాటిం చాలని ఆదేశం**

**అమలాపురం, ఆంధ్రప్రభ :** కోనసీమ జిల్లాలోని ఉప విద్యాశాఖ అధికారులు మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు. వాటిని విధిగా పాటించాలని ఆదేశించారు.

**పాఠశాల సమయ పాలన :** పాఠశాల ప్రారంభ సమయానికి కనీసం 5 నిమిషాల ముందు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యా యులు విధిగా హాజరు కావాలి. పాఠశాల పూర్తి అయిన తరువాత విద్యార్థు లందరూ పాఠశాల నుండి వెళ్లినట్లు నిర్ధారించుకున్న తరువాతే ఉపాధ్యాయు లు పాఠశాలను విడిచి వెళ్లవలెను.

**నైతిక విలువల బోధన:** ప్రతిరోజూ పాఠశాల అసెంబ్లీలో మరియు ఖాళీ పీరియడ్లలో విద్యార్థులకు నైతిక విలువలపై ఉపన్యాసాలు ఇవ్వాలి.

**విద్యార్థుల భద్రత:** విద్యార్థి ఒకసారి పాఠశాలకు హాజరైన తరువాత తల్లి లేదా తండ్రి వచ్చినప్పుడే బయటికి పంపించాలి. (అత్యవసర పరిస్థితులు మినహా) ఆరోగ్య సమస్యల కోసం, సమస్య వచ్చిన వెంటనే సమీప హాస్పిటల్‌కు తీసుకెళ్లడం బాధ్యతగా భావించాలి.

**పాఠశాల భద్రత:** శిధిల భవనాల వద్దకు ఎవ్వరూ వెళ్లకుండా నిరోధించాలి.

**లైబ్రరీ నిర్వహణ:** లైబ్రరీ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసి చదవడానికి ప్రోత్సహించాలి. ముఖ్యంగా నైతిక విలువల పుస్తకాలు అందించాలి. లైబ్రరీ బుక్స్ ఇన్వార్డ్/అవుట్వార్డ్ రిజిస్టర్లు నిర్వహించాలి. మధ్యాహ్న భోజన పథకం తీసుకుంటున్న విద్యార్థుల శాతం పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలి.

**యూనిఫార్మ్:** విద్యార్థులు ప్రతిరోజూ యూనిఫార్మ్ మరియు షూస్ ధరించేందుకు చర్యలు తీసుకోవాలి.

**శారీరక విద్య:** పిఈటిలు పాఠశాల ఆట స్థలం పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులతో వివిధ ఆటలు ఆడించాలి.

క్రీడా పరికరాలను వినియోగించి, నైపుణ్యం ఉన్న విద్యార్థులను గుర్తించి ఆటల పోటీలకు ప్రోత్సహించాలి.

**ల్యాబ్స్ వినియోగం:** సైన్స్ ల్యాబ్, మ్యాథ్స్ ల్యాబ్, పాల్ ల్యాబ్, ఏటీఎల్ ల్యాబ్‌లను విద్యార్థులకు ఉపయోగకరంగా మార్చడం ప్రధాన లక్ష్యం కావాలి.

**వృత్తి విద్య:** ఒకేషకనల్ ఉపాధ్యాయుల సేవలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులకు వృత్తి విద్య అందించాలి.

**పరిశుభ్రత:** పాఠశాలలో కిచెన్ షెడ్, టాయిలెట్స్, క్లాస్ రూమ్స్ పరిశుభ్రంగా ఉంచడంలో నిర్లక్ష్యం వహించరాదు.

ఈ సూచనలను విధిగా పాటించి, పాఠశాలల లో విద్యా ప్రమాణాలను పెంచేలా చర్యలు తీసుకోవాలి.

# పొట్టి శ్రీరాములు బాటలో నడవాలి



**పిఠాపురం, ఆంధ్రప్రభ :** తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, ఆత్మగౌరవం నిలుపుకోవడంలో పొట్టిశ్రీరాములు బాటలో నడవాలని పిఠాపురం జనసేన పార్టీ కో ఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం అమరజీవి వర్ధంతి సందర్భంగా కోటగుమ్మం సెంటర్ కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు నివాళులు అర్పించారు. మర్రెడ్డి మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ముదావహమన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.


**CHANGE OF NAME**

I, **CHEKKA ARUNA SRI NAGA DURGA DHARMALAKSHMI** W/o. Chekka Siva Satya Sai Prasad, Flat No.401, Sri Manikanta Heights, Chowdeswari Nagar, Revenue Colony, Lalacheruvu, Opp. Excise Police Station, Rajamahendravaram urban, E.G.Dt., A.P. I have changed my name from **CHEKKA ARUNA SRI** (Old name) to **CHEKKA ARUNA SRI NAGA DURGA DHARMALAKSHMI** (New name) hence after all my documents and correspondence will be countinue with my New name **CHEKKA ARUNA SRI NAGA DURGA DHARMALAKSHMI**

**CHANGE OF NAME**

I **GANDAM VIJAYA** (NEW NAME), W/o Gandam Karunakaran previously called **GANDHAM VIJAYA** (Old Name), R/o. D.No. 3-150/2, Gandhamvari Palem, Devarapalli, Ravulapalem Mandal, Dr.B.R.Ambedkar Konaseema Dist., Now Changed My Name from **GANDHAM VIJAYA (Old Name) To GANDAM VIJAYA (New Name).** Hence forth I will be called as **GANDAM VIJAYA (New Name)** for all purpose.

**CHANGE OF NAME**

I, **MUSIREDDY VEERABHADRA RAO** (New Name), S/o. Musireddy Veeraswamy, R/o. D.No. 2-89, Musireddy vari Street, P. Vemavaram, Kakinada Dist. A.P., India

I have changed my name from **MUSIREDDI VEERABHADRA RAO (Old Name)** to **MUSIREDDY VEERABHADRA RAO(New Name).** Hence forth be known/ called as **MUSIREDDY VEERABHADRA RAO.** This is for kind information to all concerned.

- **MUSIREDDY VEERABHADRA RAO**

**ప్రకటన**

కాకినాడ నగర కాపురస్తులు లేట్ ముద్రగెడ శ్రీ కుసుమ హర వేణుగోపాల్ గారి భార్య నయిన నా పేరు ముద్రగెడ బాపెంబ్రమణి అని పాలసీ లో ఉంది, కానీ ఆధార్ కార్డు లో ముద్రగడ సాయిమణిగా నమోదు చేయబడింది. ముద్రగడ సాయిమణి మరియు ముద్రగెడ బాపెంబ్రమణి రెండు పేర్లు నాకు సంబంధించినవే, ఈ విషయం గా ఎవరికైనా అభ్యంతరం ఉన్న చో ఈ ప్రకటన వెలువడిన వారం రోజుల్లో గా స్పందించ వలసిందిగా యావన్మందికీ తెలియజేయడమైనది

**ముద్రగడ సాయిమణి** అనబడే

**ముద్రగెడ బాపెంబ్రమణి**

W/o లేట్ ముద్రగెడ శ్రీ కుసుమ హర వేణుగోపాల్

డో.నెం. 3-18A-13, అయోధ్య నగర్

రోడ్ నెం.5, కాకినాడ.


# ఘనంగా పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం

**ద్రాక్షారామ, ఆంధ్రప్రభ :** రామచంద్రపురం మండలంలో పలు ప్రధాన కూడళ్ళలో గల పొట్టి శ్రీరాములు విగ్రహాలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుభాష్ మాట్లాడుతూ నేటి తరం యువత అమరజీవి పొట్టి శ్రీరాములు పోరాట పటిమ, త్యాగం, దేశభక్తి, పట్టుదల, దీక్షలు, హరిజనోద్ధరణ, నిస్వార్థ జీవితం గురించి తెలుసుకోవలసిన అవసరం ఎంతగానో ఉందని భాషా ప్రయుక్త రాష్ట్రాల అవసరాన్ని గుర్తించి ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన ప్రాణత్యాగం మరువలేనిదని తెలిపారు. ద్రాక్షారామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. స్వయం ప్రతిపత్తి తెలుగు రాష్ట్రాల కోసం ఆయన చేసిన కృషి, తన ప్రాణ త్యాగం నేటి తరాలకు చిరస్మరణీయమని గుర్తుచేస్తూ ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలు వేసి, ఆయన చేసిన మహోన్నత సేవలను విద్యార్థులకు వివరించారు. ఆయన త్యాగం నేటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందని ఈ కార్యక్రమం విద్యార్థులలో దేశభక్తిని, సమాజంలో సేవాస్ఫూర్తిని పెంపొందించడనికి దోహదపడిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి గిరజాల వెంకట సత్య సుబ్రహ్మణ్యం,



పాఠశాల సోషల్ ఉపాధ్యాయురాలు శనివారపు పాపాయి, అలాగే లవ్ టు సర్వ్ వ్యవస్థాపక అధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు. ద్రాక్షారామ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎం బి సి సంఘం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన మహనీయునికి తగిన గౌరవం గుర్తింపు దక్కడం లేదని పలు ప్రధాన కూడళ్లలో విగ్రహాలను ఏర్పాటు చేసి శ్రీరాములు విగ్రహాల కోసం ఆర్యవైశ్య కళ్యాణ మండపాలను వెతుక్కునే దుస్థితి లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భగవద్గీత సందేశం మానవాళికి ఆచరణీయం



**పీఠాధిపతి ఉమర్ అలీషా**

**అలరించిన శ్రీ మద్భగవద్గీత అష్టావధానం**

**పిఠాపురం, ఆంధ్రప్రభ :** భగవద్గీత సందేశం మానవాళికి ఆచరణీయమని పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా అన్నారు. గీతా జయంతి పురస్కరించుకుని పీఠం ఆవరణలో శ్రీ మద్భగవద్గీత అష్టావధానం, కవి పండిత సత్కారం నిర్వహించారు. భగవత్ తత్వాన్ని మానవాళికి అందించే మహోన్నత గ్రంధమే భగవద్గీత అన్నారు. . అతి చిన్న వయసులో గీతావధానిగా గుర్తింపు తెచ్చుకున్న అష్టావధాని యర్రంశెట్టి ఉమామహేశ్వ రరావును ఆయన అభినందించారు. గురుసహస్రావధాని డాక్టర్ కరిమెళ్ల వరప్రసాద్ సంచాలకులుగా తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విశ్వ విద్యాలయానికి చెందిన అష్టావధాని యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు అవధానం అలరించింది. భగవద్గీతలో అధ్యాయాల్లోని విషయాలను ప్రస్తావించి వాటిని విశ్లేషిస్తూ పృచ్ఛకుల సమస్యలకు అవధాని పూరించిన విధానం ఆకట్టుకుంది. పృచ్ఛకులుగా వ్యవహరించిన లింగాల యాజ్ఞవల్క్య శర్మ, జోశ్యుల కృష్ణబాబు, అష్టావ ధాని కాకరపర్తి దుర్గాప్రసాద్, మార్ని జానకిరామ చౌదరి, దాయన సురేష్ చంద్రజీ, శతావధాని పోచినపెద్ది సుబ్రహ్మణ్యం, డాక్టర్ వేదుల శ్రీరామ శర్మ, సూరంపూడి వేంకట రమణలను సత్కరించారు. అంతకుముందు నాట్యాచార్యులు సప్పా దుర్గా ప్రసాద్ నేతృత్వంలో నటరాజ న త్యనికేతన్ నాట్య బ ందం ఆగమ శాస్త్ర ఆలయ నృత్య ప్రదర్శన వీక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. అనంతరం కవిపండితులను సత్కరించారు. కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, ఆకుల రవితేజ, పీఠం సెంట్రల్ కమిటీ సభ్యులు ఏవివి సత్యనారాయణ, ఎన్.టి.వి. ప్రసాదవర్మ, పింగళి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


**ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ - వేలం ప్రకటన**

యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్ ఫినా) వారు అనేకసార్లు నోటీసులు ఇచ్చిన తరువాత కూడా సంబంధిత ఖాతాదారులచే గడువు మీరిన లేదా చెల్లించుటలో విఫలమైన లేదా మార్జిన్ మీరిన ఖాతాలకు (దిగువ తెల్పిన) చెందిన బంగారు ఆభరణాల యొక్క వేలం నిర్వహించుటకు నిర్ణయించినారు. శుక్రవారం 27-12-2024 ఉ॥ 10.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల మధ్యన దిగువ పేర్కొన్న సంబంధిత శాఖల వద్ద వేలం నిర్వహించబడును. ఇది వేలం ప్రక్రియ ముగిసే వరకు కొనసాగుతుంది.

**BHIMAVARAM :** 8816231189 **FEDGL00490**003538, 004013, 004023 **DANAVAIPETA:** 8832473333 **KAKINADA TEMPLE STREET** 8842999944 **FEDGL04130**001533, 001540 **KAKINADA :** 8842952222 **FEDGL00980**004190, 004189 **TUNI :** 8854299955 **FEDGL04050** 003953, 003965, 003973, 003979, 004308 **DEVI CHOWK:** 8832952233 **FEDDS00540**000228, 000231, **FEDGL00540**005425

ఒకవేళ ప్రదేశం లేదా తేదీలలో మార్పు ఉంటే, మా వెబ్‌సైట్ www.fedfina.com పై ప్రదర్శించబడును. పాల్గొనే బిడ్డర్లందరికీ వారిచే సమర్పించబడిన బిడ్ల యొక్క అంగీకారం లేదా తిరస్కారానికి సంబంధించి తదుపరి తెలియజేయడం జరుగుతుంది. వారి ఆభరణాలను విడుదల చేయదలచిన ఖాతాదారులు వారిచే ఆభరణములు తనఖా ఉంచిన బేస్ శాఖ వద్ద దర్శించగలరు. లేదా 26-12-2024న లేదా అలోపు పైన పేర్కొనబడిన నెంబర్ వద్ద సంప్రదించగలరు.

వేలం సంబంధిత శాఖల వద్ద నిర్వహించబడును. ఏ కారణాలచేతనైనా ఇవ్వబడిన గడువు తేదీన వేలం పూర్తికానియెడల దానికి సంబంధించి వేలం మా వెబ్‌సైట్‌పై వివరాలు ప్రదర్శించిన తరువాత జిల్లా స్థాయి శాఖ వద్ద తదుపరి పని రోజులలో నిర్వహించబడును. దీనికి సంబంధించి ఎటువంటి తదుపరి సమాచారం ఇవ్వబడదు.

ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ కొరకు

తూర్పుగోదావరి: 16-12-2024 సం/- అధీకృత సంతకందారు

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు. రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30 డిసెంబరు, 2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942512577 | చేకూరి ఏ గనపతి సుబ్బ రాజు | తండ్రి రామరాజు | 10-23ఏ, సీతమ్మ పేట రామాలయం ప్రత్తిపాడు మండలం, ధర్మవరం, ఈస్ట్ గోదావరి, ఆంధ్రప్రదేశ్-533430 | 03-08-2024 | 355,388.10 |
| 2. | జూబ్లీహిల్స్ | 103942511490 | నేరేడుమల్లి వి సురేష్ | తండ్రి వీరరాఘవులు | 2-16, బోడపాటి వారి పాలెం, పి. గన్నవరం, బోడపాటి వారి పాలెం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్- 533240 | 15-05-2024 | 115977.6 |

**వేలం తేది : 30 డిసెంబరు, 2024 న మ॥ 03.00 గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్